# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక






సంపుటి : 01 | సంచిక : 98 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం, 07 మార్చి 2026 | పేజీలు : 4





## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

2

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై మహబూబాబాద్ ఐడీవోసీ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, ఎమ్మెల్యేలు మురళీనాయక్, దొంతి మాధవరెడ్డి, రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగల వెంకట్రామిరెడ్డి, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. - మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి





## హసన్‌పర్తిలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి

4

## ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అత్యంత కీలకం

- ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



3 లో






# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై మహబూబాబాద్ ఐడీవోసీ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, ఎమ్మెల్యేలు మురళీనాయక్, దొంతి మాధవరెడ్డి, రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగల వెంకట్రామి రెడ్డి, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా “ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక” కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల కొరతను తీర్చాలని, అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని చెప్పారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో కూడా వైద్య సేవలు అందుబాటులో




ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి కొరత ఉండకుండా చూడాలని సూచించారు. ఉపయోగంలో లేని వైద్య పరికరాలను తొలగించి, అవసరమైన పరికరాలకు తగిన సిబ్బందిని నియమించి వాటిని సమర్థంగా వినియోగంలోకి తేవాలని పేర్కొన్నారు. పాఠశాలల వాహనాలు ఫిట్ నెస్ లేకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. జీపీఆర్ఎస్ ద్వారా పాఠశాల వాహనాలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. స్లమ్ ఏరియాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ఉందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి, ఎక్కడైనా నిధులు మంజూరు సమస్య ఉంటే నివేదికలు పంపాలని తెలిపారు. ప్రతీ హాస్టల్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించి తనిఖీలు చేయాలని, విద్యార్థులతో కలిసి భోజనాలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని తెలిపారు. మార్చి నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, గ్రౌండ్ కాని ఇండ్లు లబ్ధిదారుల నుంచి అంగీకారాన్ని తీసుకుని రద్దు చేయాలని తెలిపారు.

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార స్థితిని దరఖాస్తుదారులు తెలుసుకునేలా ప్రత్యేక సాఫ్ట్ వేర్‌ను రూపొందించి సమాచారం వారి సెల్‌ఫోన్లకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలికల వసతి గృహాల్లో ఇన్సినిరేటర్లు ఏర్పాటు చేయాలని, మండల స్థాయిలో ఆరోగ్య సదస్సులు నిర్వహించి వైద్య పరీక్షలు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. అలాగే గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# న్యాయం చేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**జనగామ ప్లాట్లు కోల్పోతున్న బాధితుల సంఘం**



**మన చౌరాస్తా, జనగామ :** జనగామ నుంచి దుద్దెడకు వెళ్తున్న జాతీయ రహదారిలో ప్లాట్లు కోల్పోతున్న బాధితుల రిలే నిరాహార దీక్షలు 10వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బాధితుల సంఘం తరుపున దోర్నాల శ్రీనివాస్ శుక్రవారం నాటి దీక్షకు ప్రారంభించి మాట్లాడారు. బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, లేదంటే జనగామ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేసి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నల్ల యాదగిరి, పరమేశ్వరీ, మహేందర్, సిద్దిలింగం, జగన్మోహన్, ఎస్.కె అమీన్షా, ఉప్పరి విజయ్, ఏనుగుల సునీత వీరయ్య, ఆగస్టీన్ రెడ్డి పాల్గొన్నారు.



# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా

**చేర్యాల, మన చౌరాస్తా :** దుద్దెడ టోల్ గేట్ సమీపంలోని శ్వేష్ణవి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగిన కొమురవెల్లి మండలం మరిముచ్చల గ్రామానికి చెందిన పుల్లం తిరుపతి కుమారుడి వివాహ వేడుకలకు జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించిన విప్ ఐలయ్య

**యాదగిరిగుట్ట, మన చౌరాస్తా :** యాదగిరిగుట్ట పట్టణంలోని 2వ వార్డులో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొని ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ చేశారు. ఆ తర్వాత మున్సిపల్ డోజర్‌ను చైర్మన్ వాణి భారత్ గౌడ్ జెండా ఊపించి ప్రారంభించారు. మున్సిపల్ కార్మికులతో కలసి చీపురు పట్టి చెత్తను ఊడ్చరు.. ఆ తట్టను ఎత్తి చెత్తను ఆటోలో పోశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని, అభివృద్ధి పనులు వేగంగా కొనసాగాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజల సహకారంతోనే స్వచ్ఛమైన, అభివృద్ధి చెందిన యాదగిరిగుట్టను నిర్మించగలమని చెప్పారు. మున్సిపల్ కార్మికులు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. ప్రజలు కూడా పరిశుభ్రతపై అవగాహన కలిగి చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా సహకరించాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారం, పట్టణ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

యాదగిరిగుట్ట పట్టణం 3వ వార్డులో ఎక్కల పద్మ లబ్ధిదారురాలి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం నిర్వహించగా, లబ్ధిదారురాలి కుటుంబానికి పట్టుబట్టలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మోటకొండూరు మండల కేంద్రంలో నూతన పెట్రోల్ బంక్‌ను ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా బంక్ యజమాని, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అత్యంత కీలకం

- ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** ప్రజలకు మెరుగైన వైద్యం అందించి, జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని స్టేషన్‌ఘన్‌పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగం గా శుక్రవారం లింగాలఘణపురంలో ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.మల్లిఖార్జునరావు ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి ఎమ్మెల్యే కడి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలోని మహిళలు ఆరోగ్యంతో ఉన్నట్లయితే, తమ భర్తతో పాటు కుటుంబం బాగుండి, వారి ఆర్థిక పరిస్థితి స్థిరంగా ఉంటుందని పేర్కొన్నారు. జనగామ జిల్లాను ధాన్యం దిగుబడిలో, నీటి పారుదల రంగంలో, విద్య, వైద్యంతో పాటు ఉపాధి అవకాశాల్లో మరింత ముందుకు తీసుకుపోలని అన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరువ చేసేందుకు మరించి కృషి చేయాలని, తద్వారా ప్రజల యొక్క జీవన విధానాలు మార్పుకు దొహదపతుందని సూచించారు. అందుకు తనవంతు పూర్తి సహయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు పాటు చేపట్టడం ప్రజలకు శుభసూచకమని అన్నారు. పేద ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఈ ఆరోగ్య శిబిరంలో కంటి, దంత , గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్ విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు పాల్గొంటున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో తప్పని సరిగా స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వాము చేయాలన్నారు. ఇందుకు మందుగానే వారికి షెడ్యూల్డ్ ను అందించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99) రోజుల కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు అదిక సంఖ్యలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు వైద్యం కోసం వచ్చే పెషంట్లను అవసరమైన పరీక్షలు నిర్వహించాలన్నారు. స్థానికంగా వీలు కాని పక్షంలో పెద్ద ఆసుపత్రులకు రెఫరల్ చేయాలన్నారు, అలాగే రోజువారిగా నిర్దేశించి లక్ష్యాలను సాధించుటకు ఆశావర్కర్లు స్థానికుల సహకారం తీసుకోవాలన్నారు. అంతకు ముందు కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం ఆసుపత్రిలోని ప్రసూతి వార్డు, దంతపరీక్షల గది, జనరల్ వార్డు, డ్రగ్స్ మొయిన్ స్టోర్, చిన్న పిల్లల వార్డుల పరిసరాలను కలియ తిరిగి పరిశీలించారు కార్యక్రమంలో ఆర్డీవో గోపిరామ్, డీపీహెచ్ఎస్ డా. నరేందర్ శర్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివకుమార్, సర్పంచ్ లావణ్య, మండలంలోని సర్పంచులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## 'మేము సైతం' ఆధ్వర్యంలో అన్నదానం

**జనగామ, మన చౌరాస్తా :** పెద్ది నవీన్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన తమ్ముడు పాముకుంట్ల మణిదీప్ గౌడ్ మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు తుంగ కౌశిక్ మాట్లాడుతూ జనగామ జిల్లా కేంద్రంలో పెద్ది నవీన్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా అనాథలు, ప్రయాణికులకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. పుట్టిన రోజు సందర్భంగా సేవ చేయడం మంచి పరిణామం అని, ప్రతీ ఒక్కరూ పుట్టిన రోజు సందర్భంగా పది మందికి సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో గంధమల్ల కమలాకర్, వెమ్మల్ల అభిలాష్ రెడ్డి, గుగ్గిళ్ల శ్రీధర్, గాయకోటి రమేష్, సామ అనిల్, మేము సైతం ఫౌండేషన్ సభ్యులు నీలం శ్రీకాంత్, అనిల్, తుడి దేవరాజ్, చింతల మనితేజ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాభిమానం చూరగొనాలి

- గోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుర్రెముల యాదగిరి గౌడ్

**జనగామ, మన చౌరాస్తా :** ఇటీవల జరిగిన జనగామ మున్సిపల్ ఎన్నికలలో గెలిచిన నలుగురు కౌన్సిలర్లకు కౌండిన్య పరపతి సంఘం జనగామ ఆధ్వర్యంలో మూడవ వార్డులోని మాధవి నిలయంలో (గురువారం రాత్రి) ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. సన్మాన పొందిన వారిలో 3వ వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి గోపి, 9వ వార్డు కౌన్సిలర్ గునిగంటి వెన్నెల రామకృష్ణ ,18వ వార్డు కౌన్సిలర్ గోపగోని సుగుణాకర్, 25వ వార్డు కౌన్సిలర్ పాముకుంట్ల ప్రసాద్ కుమార్ ఉన్నారు. సభాధ్యక్షులు, పరపతి సంఘం అధ్యక్షులు గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రేముల యాదగిరి గౌడ్ తొలుత స్వాగతనుపలుకుతూ జనగామ మున్సిపల్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈసారి మున్సిపల్ ఎన్నికలలో గౌడ సామాజిక వర్గానికి చెందిన నలుగురు కౌన్సిలర్లుగా గెలవడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. అలాగే మీ మీద ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు మంచి సేవలు అందించి భవిష్యత్తులో గుర్తింపు పొందాలని సూచించారు. సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో జనగామ మున్సిపాలిటీలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కౌన్సిల్లో గొంతెత్తి పనిచేయాలి పనిచేయాలన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జనగామ జిల్లా "గోపా" వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ ప్రకాష్ కన్నా పరశురాములు గౌడ్ మాట్లాడుతూ గౌడులు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో ఎదగాలని అలాగే మన తోటి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ బహుజన వర్గాలను కలుపుకొని మరింత రాజకీయంగా ఎదగడం కోసం కృషి చేయాలని అలా చేసినప్పుడు మాత్రమే బహుజనులకు రాజ్యాధికార దిశగా అడుగులు పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా జనగామ పట్టణంలో అలాగే జిల్లా వ్యాప్తంగా మన గౌడ ప్రజాప్రతినిధులు పేద పిల్లల చదువుల విషయంలో యువతకు ఉపాధి కల్పించే విషయంలో ముందు వరసన నిలబడాలని కోరారు. జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా ప్రభుత్వం ప్రకటించిన దాన్ని గెజిట్ రూపకంగా ఆమోదింప చేయడం కోసం అందరూ కృషి చేయాలని దానికి అన్ని వర్గాలను కూడగట్టుకునే ప్రయత్నంతో ముందుకు పోవాలని అన్నారు. కార్యక్రమంలో కౌండిన్య పరపతి సంఘం ఉపాధ్యక్షుడు వి.విజయకుమార్, కార్యదర్శి అంబటి రాజయ్య, కోశాధికారి దూడల రమేష్, గోపా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు కార్యదర్శి బైరగోని శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి దూడల రాజా సంపత్ గౌడ్, వార్డు ప్రముఖులు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, మాచర్ల ప్రభాకర్ గౌడ్, బాల్నే విద్యాసాగర్ గౌడ్ సుదగాని సంజీవ గౌడ్, సుధగాని కృష్ణ గౌడ్, మాచర్ల నర్సింహులు గౌడ్, గోపగోని ప్రభాకర్ గౌడ్, నరసింహులు గౌడ్, ఉపేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యుడు కొయ్యడ నాని పుట్టిన రోజు సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జనగామ రైల్వే స్టేషన్ వద్ద యాచకులు, పేద ప్రజలలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్, ముఖ్య సలహా దారులు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈ రోజు పుట్టినరోజు జరుపుకుంటున్న కొయ్యడ నానికి అమ్మ ఫౌండేషన్ తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమంలో పాల్గొంటూ నిరంతరం సేవ చేస్తున్న అమ్మ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కోయాడ రవి కుమారుడు కోయాడ నాని ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మద్దెల కార్తీక్, బింగి నరసింహులు, వెంపటి అజయ్, మహమ్మద్ అఫ్రోజ్, పల్లె హరీష్, మహమ్మద్ యాకుబ్, చిన్న పాల్గొన్నారు.

### ఎంసీహెచ్ వద్ద..

అలాగే పట్టణానికి చెందిన మోక్షజ్ఞ పుట్టిన రోజు సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ మాత శిశు ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మోక్షజ్ఞకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

**జనగామ, మన చౌరాస్తా :** పట్టణంలోని ధర్మకంచ జెడ్పి హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు దాతల సహకారంతో ఉచితంగా పరీక్ష ప్యాడ్స్ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేఎల్ఎన్ స్వామి మాట్లాడుతూ తాను కూడా ప్రభుత్వ పాఠశాలలనే చదువుకొని పేదరికం నుంచే ఇక్కడ దాకా వచ్చానని, ఒక అడ్వకేట్ గా సమాజ సేవకునిగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు. అలాగే అమ్మ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు తనవంతుగా ఎప్పటికీ చేదోడువాదోడుగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్, ప్రిన్సిపాల్ కనకయ్య, ఉపాధ్యాయులు నరేందర్ గౌడ్, ఆంజనేయులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# త్రికూటేశ్వరాలయంలో ఆధ్యాత్మిక కాంతులు

- **విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ప్రారంభం**



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలంలోని ముత్తారం గ్రామంలో ఉన్న చారిత్రక శ్రీ త్రికూటేశ్వరాలయం నేటి నుంచి ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతోంది. కాకతీయుల కాలం నాటి ఈ పురాతన దేవాలయం వందల ఏళ్లుగా శిథిలావస్థలో ఉండి పూజలకు దూరమైంది. అయితే శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వర మహారాజు ఆదేశాలు, గ్రామ ప్రజల అపార భక్తి, సహకారంతో ఆలయానికి పునర్జీవం లభించింది. ప్రస్తుతం ఆలయ ప్రాంగణం మంత్రోచ్చారణల నడుమ భక్తి పరవశంతో నిండిపోయింది. సుమారు 13వ శతాబ్దంలో కాకతీయుల శిల్పకళా వైభవంతో నిర్మించబడిన ఈ త్రికూటేశ్వరాలయం తిరిగి మహోత్సవాలతో కళకళలాడుతుండటం స్థానిక భక్తులకు ఆనందాన్ని కలిగిస్తోంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగుతోంది. మార్చి 06 నుండి 08 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాలలో భాగంగా వివిధ వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా మార్చి 08వ తేదీ ఉదయం 6 గంటలకు బ్రహ్మముహూర్తంలో సిద్ధేశ్వర మహారాజు చేతుల మీదుగా మహా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా శ్రీ మహా మృత్యుంజయేశ్వర స్వామివారి జీర్ణోద్ధరణతో పాటు మొత్తం 19 నూతన విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. ఇందులో గణపతి, గౌరీదేవి, విష్ణుమూర్తి, ఆంజనేయస్వామి, నవగ్రహాలు, రెండు నందులు, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాలు ప్రతిష్ఠించబడనున్నాయి. అదనంగా ఆలయ శిఖరంపై త్రికలశ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రాణ ప్రతిష్ఠ వంటి పవిత్ర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ మహోత్సవాలలో భాగంగా మార్చి 07వ తేదీ శనివారం ఉదయం 11:30 గంటలకు 108 దంపతులతో మహా హోమం నిర్వహించనున్నారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగే ఈ హోమంలో పాల్గొనే భక్తులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు ఆలయానికి విచ్చేసే భక్తులకు మహా అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఏనుగు వెంకట సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ మహోత్సవాలు ముత్తారం గ్రామానికి మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాల భక్తులకు కూడా ఆధ్యాత్మిక పండుగలా మారనున్నాయని ఆయన పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకొని దైవ అనుగ్రహాన్ని పొందాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు ముత్తారం గ్రామ ప్రజలు భక్తులను ఆహ్వానించారు.



# బీరప్ప ఆలయ నిర్మాణానికి భూమి పూజ

- **పాల్గొన్న ఎమ్మెల్యేలు బీర్ల, పల్లా**




**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నేలో బీరప్పస్వామి ఆలయం భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత భారీ ర్యాలీగా వెళ్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలికల హాస్టల్‌లో నాగుపాము కలకలం

**హసన్‌పర్తి, మన చౌరాస్తా :** హసన్‌పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట రోడ్డులో ఉన్న తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కాలేజీలో శుక్రవారం ఆరు అడుగుల పొడవున్న భారీ నాగుపాము కనిపించడం కలకలం రేపింది. కాలేజీ ప్రాంగణంలో అకస్మాత్తుగా నాగుపాము కనిపించడంతో అక్కడ ఉన్న విద్యార్థినులు, ఉపాధ్యాయ సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. పాము కదలికలను గమనించిన విద్యార్థులు వెంటనే సిబ్బందికి సమాచారం అందించారు. అనంతరం స్థానికుల సహాయంతో పామును జాగ్రత్తగా పట్టుకొని సమీపంలోని గుట్టల ప్రాంతంలో వదిలిపెట్టారు. దీంతో కొంతసేపు ఉత్కంఠకు గురైన గురుకుల విద్యార్థినులు ఊపిరి పీల్చుకున్నారు. కాలేజీ పరిసర ప్రాంతాల్లో చెట్లు, బండలు, పుట్టలు ఎక్కువగా ఉండటంతో అక్కడి నుంచి పాము వచ్చి ఉండవచ్చని స్థానికులు చెబుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు గురుకులం పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని పలువురు సూచించారు.




# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి





**హసన్‌పర్తి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పెద్దచెరువు సమీపంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు కాలేజ్ విద్యార్థులను టిప్పర్ లారీ ఢీకొనడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో మృతి చెందిన వారు సుప్రతిక, అక్రమ్‌గా గుర్తించారు. వీరు కాలేజీ విద్యార్థులుగా సమాచారం. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో వేగంగా వచ్చిన టిప్పర్ వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలు కావడంతో ఇద్దరూ ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఈవీఎం గోదాంలను తనిఖీ చేసిన కలెక్టర్

**హనుమకొండ, మన చౌరాస్తా :** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూము గోదాంలను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీలలో భాగంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ గోదాంలలో జిల్లాకు సంబంధించి ఎన్ని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు(ఈవీఎంలు ), వివిప్యాట్లను భద్రపరిచారని కలెక్టర్ ఎన్నికల విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సీసీ కెమెరాలు నిఘా, పోలీసు భద్రతను కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతా పర్యవేక్షణకు సంబంధించిన రికార్డును కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ గోదాం ల వద్ద భద్రతను, సీసీ కెమెరాలు నిఘాను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఎన్.రవి, ఆర్డీవో రాథోడ్ రమేష్ తదితరులు ఉన్నారు.



# జామియా మసీద్‌లో ఇఫ్తార్ పార్టీ

**జనగామ, మన చౌరాస్తా :** ప్రముఖ న్యాయవాది, ముస్లిం డెవలప్మెంట్ కమిటీ జిల్లా అధ్యక్షుడు జమాల్ షరీఫ్ గారి ఆధ్వర్యంలో జనగామలోని జామియా మసీద్‌లో శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి, కౌన్సిలర్లు లోకమంత్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, జనగామ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమాల్ షరీఫ్ మాట్లాడుతూ సమాజంలో హిందూ ముస్లింలు ఐక్యమత్యంగా ఉండాలని కోరుతూ ఈ ఇఫ్తార్ పార్టీకి విచ్చేసిన అందరికీ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మసిఉర్ రహమాన్, ముస్తహిదుద్దీన్, అజారుద్దీన్, జహీరుద్దీన్, అలీముద్దీన్, ఎం.డి రాపే మతిన్, ఎం.డి ఆసిఫ్ (ఆశు), అబ్దుల్ మన్నాన్ రజి, ఎస్సై భరత్, ఎస్సై చెన్నకేశవులు పాల్గొన్నారు.



Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**